ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16+4
శుక్రవారం 21 డిసెంబరు 2018

జేఎన్టీయూకేలో..

# 'జ్ఞానభేరి' క్రీడా పోటీలు



**జేఎన్టీయూకే, డిసెంబర్ 20:** జ్ఞానభేరి కార్యక్రమాన్ని పురస్కరించుకుని జేఎన్టీయూకేలో ఆటల పోటీలు ప్రారంభించారు. క్రీడా మైదానంలో గురువారం టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు జరిగాయి. టేబుల్ టెన్నిస్ పురుషుల, మహిళల విభాగంలో జేఎన్టీయూకే జట్టు విజేతగాను, పురుషుల విభాగంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల జట్టు, మహిళల విభాగంలో ఐడియల్ ఇంజనీరింగ్ జట్టు రన్నర్స్‌గా నిలిచినట్లు స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ శ్యామ్‌కుమార్ తెలిపారు. బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో జేఎన్టీయూకే, బీవీసీ ఓడలరేవు, బీవీసీ రాజమహేంద్రవరం, ఐడియల్ ఇంజనీరింగ్ కళాశాలల జట్లు సెమీస్‌కు చేరాయన్నారు. మహిళల విభాగంలో ఐడియల్ ఇంజనీరింగ్ జట్టు విజేతగాను, జేఎన్టీయూకే జట్టు రన్నర్‌గాను నిలిచాయని పోటీలు శుక్రవారం కూడా కొనసాగుతాయని తెలిపారు.